పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 9**

మండల కేంద్రమైన కారంపూడి లోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది అల్లూరి సీతారామరాజు బిర్సా ముండా చిత్రపటాలకు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన ప్రతి ఏటా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు ఆదివాసుల సంస్కృతి జీవనాన్ని హక్కులను పరిరక్షించాలని లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు ప్రజల కోసం పోరాటాలు చేసేవాళ్లు చరిత్రలో నిలుస్తారని అన్నారు అల్లూరి సీతారామరాజు ఏకలవ్యుడు స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో పలు సంస్కృతిక కార్యక్రమాలను



నిర్వహించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత నడకుదురు గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 09**

చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమం పాత నడకుదురు గ్రామం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియపరుస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తిజ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, గ్రామ టిడిపి అధ్యక్షుడు మాతంగి వేణు, బ్యాంక్ చైర్మన్ పెద్ది బోయిన హరినాథ్, బూత్ ఇంచార్జ్ మాతంగి గంగాధరరావు, పుట్టి చంద్రశేఖరరావు , రాజుల పాటి జగదీష్, వార్డ్ మెంబర్ పుట్టి ప్రకాష్ , పుట్టి సుబ్రమణ్యం, పుట్టి మహేష్, గోపాలకృష్ణ , జంపన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి బొండాల వ్యాపారులకు ఆర్డీవో గ్లోరియా క్లాస్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

బాపట్ల: కొబ్బరి బొండాల వ్యాపారులతో పాటు వివిధ రంగాల చిరు వ్యాపారులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తాగి పడేసిన కొబ్బరి బోండాలను ముక్కలుగా చేయడంతో పాటు, కుళ్లిపోయిన కూరగాయలను, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, నీటిని నిల్వ ఉంచకుండా పరిశుభ్రత చేసుకోవాలంటూ కొబ్బరి బోండాల వ్యాపారులకు బాపట్ల ఆర్డిఓ గ్లోరియా క్లాస్ పీకారు. సీజనల్ వ్యాధులు ప్రబిలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కొబ్బరి బొండాలను బొండాలుగా పడేయడం ద్వారా దోమలు ఉత్పత్తి చెందే అవకాశాలు ఉన్నాయని తాగి పడేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా వేరువేరుగా చేయాలన్నారు. అధికారుల నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా తాగే నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలని, ఏదైనా చిన్నపాటి అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీలుగా వైద్యం అందించే వారి వద్ద వైద్యం పొందకుండా వైద్యశాలకు వెళ్లి వైద్యుల ద్వారానే వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షలీమా, ఎంపీడీవో బాబురావు ఉన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండలో ఘనంగా గిరి ప్రదక్షిణ

## గిరి ప్రదర్శనలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంట వందలాదిగా నడిచిన భక్తులు -పరిమళించిన ఆధ్యాత్మిక ప్రదర్శన









**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 9**

రాఖీ పౌర్ణమి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన కోటప్పకొండలో త్రికోటేశ్వర స్వామి ఆలయం వద్ద గిరి ప్రదక్షిణ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, కొండ చుట్టూ ఉన్న గిరి ప్రదక్షిణ రోడ్డుపై భక్తిశ్రద్ధలతో నడిచారు. ఆయనతో పాటు వందల సంఖ్యలో భక్తులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి, హిందూ సంప్రదాయంలో సోదర సోదరీమణుల మధ్య ప్రేమ మరియు రక్షణ బంధాన్ని జరుపుకునే పవిత్ర పండుగ. సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి, వారి ఆయురారోగ్యాలు, సంతోషం కోరుకుంటారు. దీనికి ప్రతిగా, సోదరులు తమ సోదరీమణులను ఎల్లవేళలా రక్షించేందుకు హామీ ఇస్తారు. ఈ సంప్రదాయం కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు, సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తుంది. కోటప్పకొండలో నిర్వహించిన గిరి ప్రదక్షిణ ఈ పండుగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత ఉద్ధృతం చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, "రాఖీ పౌర్ణమి వేడుకను కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో ఇంతటి వైభవంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ గిరి ప్రదక్షిణ ద్వారా భక్తులందరూ ఆధ్యాత్మిక శాంతిని, త్రికోటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారని నమ్ముతున్నాను. ఈ పవిత్ర క్షేత్రంలో సోదర బంధం యొక్క పవిత్రతను జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలకు గొప్ప నిదర్శనం, అని అన్నారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని, తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆరోగ్యం, సంతోషం కోసం ప్రార్థనలు చేశారు. కోటప్పకొండ ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందినది, మరియు గిరి ప్రదక్షిణ ఈ క్షేత్రం యొక్క ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పవిత్రం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఈ సందర్భాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా స్థానిక ప్రజలతో తన ఆధ్యాత్మిక మరియు సామాజిక బాంధవ్యాన్ని మరింత బలోపేతం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా సోదరీసోదరులు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. శనివారం ఉదయం 9:00 నుండి 10:30 గంటల మధ్య రాఖీ కట్టడానికి సుముహూర్తం ఉన్నట్లు జ్యోతిష్య శాస్త్రవేత్తలు సూచించారు, మరియు ఈ సమయంలో అనేక కుటుంబాలు ఈ సంప్రదాయాన్ని ఆచరించాయి. కోటప్పకొండలో జరిగిన ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమం రాఖీ పౌర్ణమి యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత ఉద్ఘాటించింది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో ఐక్యత, భక్తి, మరియు సోదర బంధం యొక్క విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

మొన్న జగన్మోహన్ రెడ్డి మానవత్వం మరిచి, తన కాన్వాయ్ ఢీకొని వృద్ధ దళితుడు సింగయ్యను ప్రాణాలు కోల్పోయేలా చేసి, ఆ విషాద ఘటనను దాచిపెట్టేందుకు చేసిన కుప్పిగంతులు, వైసీపీ పార్టీ ఆడిన ఆ బొంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూశారు. ఆ సమయంలో కూడా "మా కార్యకర్తని మేమే చంపుకున్నా ఏమైంది?" అని నిస్సిగ్గుగా మాట్లాడటం, దళితుల ప్రాణాలకు, గౌరవానికి వైసీపీ పార్టీ ఎంత విలువ ఇస్తుందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఇదే ధోరణి నిన్న తిరుపతిలో మళ్లీ బయటపడింది. భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి మరో వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకుడిని రూమ్లో బంధించి క్రూరంగా దాడి చేశారు. స్పృహ కోల్పోయే అమానుషంగా దాడి చేయడమే గాక అతన్ని కొడుతున్నప్పుడు వీడియోలు చిత్రీకరించి, బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారు. అయినా సిగ్గు లేకుండా "మేము క్షమాపణ చెప్పాం, మీకేం సమస్య?" అని మాట్లాడటం, వైసీపీ నాయకత్వంలోని నిర్లజ్జపై అహంకారాన్ని బయటపెడుతోంది. ఇలాంటి దాడులు ఒక వ్యక్తిపై జరిగిన హింస మాత్రమే కావు. ఇవి మొత్తం దళిత సమాజాన్ని అవమానపరచే, భయపెట్టే ప్రయత్నాలే. తప్పు చేస్తే కొట్టడానికి, తప్పతాగి కొట్టడానికి తేడా ప్రజలకు తెలుసు... వైసీపీ ఈ బొంకు రాజకీయాలు మానుకుంటే మంచిది. పల్నాడులో దళిత వృద్ధుడు సింగయ్య తలను నిమ్మకాయ నలిపినట్లు తన కారు టైరు కింద నలిపి పొట్టనపెట్టుకున్నారు. తర్వాత అతని భార్యను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్స్ ఎలా ఇచ్చారో, ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని జగన్ రెడ్డి అనుసరిస్తున్నాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది. అధికారంలో ఉన్నప్పుడు దళితులపై హింస, దౌర్జన్యం, అక్రమ కేసులు నడిపారు. ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ అదే తీరు, అదే హింస కొనసాగిస్తున్నారు. దళిత హక్కులు, భద్రత, గౌరవం పట్ల వైసీపీ పార్టీకి గౌరవం లేదని, ప్రజాస్వామ్యం పేరుతో క్రూర రాజకీయాలు చేస్తున్నారని ప్రజలందరికీ అర్థమైంది. దళిత సమాజం మీద ఇలాంటి దాడులను ఎవ్వరూ సహించరు. జగన్మోహన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. నిజంగా దళితులపై జగన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే దళితులపై దాడులు చేసిన ఆ పార్టీ నేతలను, రౌడీలను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి. ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానం. దళితులపై, బలహీన వర్గాలపై హింసా చర్యలు చేస్తే లేదా భయపెట్టే ప్రయత్నం చేస్తే, అలాంటి వారిని క్షమించే ప్రశ్నే లేదు. నేరస్తులు ఎవరైనా కావచ్చు, రాజకీయ నాయకులైనా, వారి అనుచరులైనా శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సంరక్షణకు కూటమి ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుంది.

# గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందాలి..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర గిరిజన గౌరవాధ్యక్షులు ఏకశిరి నరసింహారావు అన్నారు. శనివారం ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆ లంక కలవ దగ్గర గిరిజనుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి వారి విద్యాభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి , ప్రభుత్వ పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలి ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల యొక్క అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకశిర నరసింహారావు దంపతులను అందరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఆ నక్క నాగేశ్వరరావు, కొమరగిరి శ్రీనివాసరావు, కోనేటి నాగేశ్వరరావు . నక్క కృష్ణ , ఏకశిరి శివయ్య, మోపిదేవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ విలాస్ వంతెన నూతన నిర్మాణ దృష్ట్యా పూర్తీ స్థాయిలో రాకపోకలు నిలిపివేయడం జరిగింది -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 09**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతిష్టాత్మకమైన శంకర్ విలాస్ వంతెన నూతన నిర్మాణ దృష్ట్యా శనివారం నుండి పూర్తీ స్థాయిలో రాకపోకలు నిలిపివేయడం జరిగిందని, నగరంలోని విద్యా సంస్థలు కూడా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం ఏ (ఉదయం8:30 నుండి 4 గంటల వరకు), బి (9:15 నుండి 4:45 గంటల వరకు) షిఫ్ట్ లుగా విద్యా సంస్థలు టైమింగ్స్ మార్చుకొని సహకరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలో విద్యా సంస్థల ప్రతినిధులు, స్కూల్, కాలేజి ఎడ్యుకేషన్ అధికారులు, జిఎంసి, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు వేగంగా జరుగుతున్న రీత్యా, తొలిదశలో భాగంగా శనివారం నుండి వంతెన తొలగింపు పనులు ప్రారంభయ్యాయని తెలిపారు. ప్రత్యామ్నాయ రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలోని విద్యా సంస్థలను స్కూల్, ఇంటర్మీడియట్ కేటగిరిలుగా పరిగణలోకి తీసుకొని ఏ, బి షిఫ్ట్ లుగా వర్కింగ్ టైమింగ్స్ మార్చుకోవాలని సూచిస్తున్నామన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే ట్రాఫిక్ నియంత్రణకు



సూచించిన మార్గాల్లో ఆక్రమణలు తొలగించామన్నారు. ప్రస్తుతం ఏ, బి షిఫ్ట్ లుగా విద్యా సంస్థల టైమింగ్ మార్పు చేసి ప్రొసీడింగ్స్ ఇస్తామని, కొన్ని రోజుల తర్వాత ఏమైనా సమస్యలు గుర్తిస్తే మార్పులు చేసుకుందామని, ప్రతి విద్యా సంస్థ సహకరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్య ల లేకుండా ప్రయాణించవచ్చని తెలిపారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అందులో భాగంగా విద్యా సంస్థల్లో విద్యార్థులకు హర్ ఘర్ తిరంగా థీం పై పెయింటింగ్స్, వ్యాసరచన,



వక్తృత్వం, రంగోలి పోటీలు నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి స్కూల్ ల్లో హర్ ఘర్ తిరంగా సేల్ఫీ పాయింట్స్ ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో ప్లాస్టిక్ రహిత జెండాలను అన్నీ విద్యా సంస్థలు, సంస్థలు, ఇళ్లపై ఎగురవేయాలన్నారు. ఆయా కార్యక్రమాల ద్వారా విద్యార్ధుల్లో దేశభక్తిని నింపడంతో పాటు స్వాతంత్ర్య పోరాటాన్ని నేటి తరానికి తెలియచేయవచ్చన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అశోక్ కుమార్, మేనేజర్ బాలాజీ బాష, విద్యాశాఖ అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం కార్యక్రమం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 09**

చిలకలూరిపేట : పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో శనివారం జనవిజ్ఞానవేదిక మరియు లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు మాట్లాడుతూ పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వారిచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలనే ప్రతిజ్ఞ చేయించారు. జె వి వి రాష్ట్ర కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ గొప్ప వ్యక్తులను ప్రస్తావించి, వారికి గల పఠనాభిరుచిని తెలియజేసారు. ప్రపంచ గతిని మార్చింది పుస్తకాలే అని ఉదాహరణలతో తెలియజేశారు. సభకు రచయిత, వైయంసియే జిల్లా అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్ అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా జె .వి.వి. ప్రచురించిన కథల పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణ మంటపం కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, మస్తాన్, రాంబాబు తదితరులున్నారు.

## మహేష్ బాబు సేవా గుణాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 09**

సినీనటుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు గుంటూరు పట్టాభిపురంలో ఘనంగా జరిగాయి. మహేష్ బాబు అభిమాన సంఘ నాయకులు కొండబోయిన శ్రీను ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి కేక్ కట్ చేసి, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహేష్ బాబు కేవలం తెలుగు సినీ రంగానికే పరిమితం కాకుండా, సమాజ సేవలోనూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఇప్పటివరకు 4500 మందికి పైగా చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు చేయించి వేలాది కుటుంబాలకు కొత్త జీవితం ఇచ్చారు. అలాంటి గొప్ప హృదయం ఉన్న మనిషి శతాయుష్మాన్ భవ అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి మురళి మోహన్ మరియు మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 9**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో శనివారం సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ మండల అధ్యక్షులు గణిత అమరయ్య మాట్లాడుతూ 4000 పైచిలుకు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు చేసిన ఏకైక వ్యక్తి సూపర్ స్టార్ మహేష్ బాబు అని బుర్రిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని వారు అన్నారు. అనంతరం పలు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులతోపాటు సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అందరు కలిసి కేక్ కట్ చేసి సూపర్ స్టార్ మహేష్ బాబుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు చప్పిడి రాము నందమూరి బాలకృష్ణ ఫాన్స్ మండల అధ్యక్షులు కటికల బాలకృష్ణ సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ సభ్యులు నాగేశ్వరరావు,నన్నేసా ,బజార్ ,కాల్వ పేరయ్య, పిట్టల వెంకయ్య, రాజధాని శ్రీను,సూరే కోటేశ్వరరావు, బాబు, మీరషా, సమీర్, శంకరయ్య, శివ, కృష్ణ. సీత శీను, పలిశెట్టి శీను. తోట అల్లయ్య, పేరుమల్ల వెంకటేష్,మల్లికార్జున, రవి,, మహేష్ మీరస, సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య







**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 09**

చీరాలలో 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు వీఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాలలో శనివారం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని చీరాలలో నిర్వహించే బాధ్యత తీసుకున్న చీరాల నియోజకవర్గ తెలుగుదేశం అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్ర నాథ్ ని మరియు వారి కమిటీ సభ్యులను అభినందించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించే మరిన్ని పోటీలను చీరాలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలలో బాలురు, బాలికలు 1500 మంది పాల్గొన్నారు. 9,10,11 మూడు రోజులు పోటీలు నిర్వహిస్తారు. చీరాలలో మొదటిసారి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తుండటంతో ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యల అభిమానులు వచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్ మరియు బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ , ఆర్గనైజింగ్ కమిటీ అరుణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.09**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 21వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం కోలాహలంగా ప్రారంభమైంది. డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ వలి (నన్నే) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, ఈ కార్యాలయం కేవలం ఒక భవనం కాదు. ఇది ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితమైన సేవా కేంద్రం. ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని ఇక్కడి నుంచి ప్రజల కష్టాలను ఆలకించి, వాటికి పరిష్కారం చూపేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారు" అని అన్నారు. గత పదేళ్ళుగా అభివృద్ధికి దూరమైన ఈ ప్రాంతానికి ఇప్పుడు తాము అండగా ఉంటామని, ప్రజల కోసం, అభివృద్ధి కోసం, పారదర్శక పాలన కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ డివిజన్ లో మురుగునీటి కాల్వల శుభ్రత, కొత్త పైపులైన్ల ఏర్పాటు ద్వారా మంచి నీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం, వీధి దీపాలు, ఆధునిక లైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో గంజాయి బ్యాచ్ ఆగడాలు తగ్గించగలిగాము. పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించామని , ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వెనక్కి తగ్గబోమని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ 21వ డివిజన్ తెలుగుదేశం పార్టీకి బలమైన డివిజన్ గా తయారయ్యి, ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కంచర్ల సాంబశివరావు, మల్లెల మూర్తి, మస్తాన్ వలి, గాలేటి బాబు, మల్లెంల మూర్తి, బడే మస్తాన్ వలి, గౌస్ పీర్లు, చంటి, జాహేదా, పుష్ప ,జాన్ సైదా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక మానసిక ఉల్లాసానికి

# కరాటే దోహదం

### రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

విద్యార్థులు నిత్య జీవితంలో క్రమశిక్షణతో పాటు జ్ఞాన సముపార్జనకు మానసికంగా, శారీరకంగా కదులుతూ ఉండాలని ఏపీ స్టేట్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు లూథర్ మిల్టన్ శాస్త్రి అన్నారు. బాపట్ల విజయలక్ష్మిపురం లోని రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో వై ఎన్ ఆర్ మార్షల్ అకాడమీ( బాపట్ల) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు వై ఎన్ ఆర్ మార్షల్ అకాడమీ డైరెక్టర్ యర్ర. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. బాపట్ల స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం నిర్వాహకులు పిన్ని బోయిన శ్రీమన్నారాయణ సభానిర్వహణ చేశారు. సభలో లూథర్ మిల్టన్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దారుఢ్యం పెంచుకోవడంతోపాటు రక్షణ కోసం కరాటే లో నైపుణ్యం పెంచుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. గౌరవ అతిథిగా పాల్గొన్న బాపట్ల రోటరీ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కరాటేలో గత 40 సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఎర్ర నాగేశ్వరరావు తన జీవితాన్ని కరాటే లో అంకితం చేశారన్నారు. రాష్ట్ర, దేశ స్థాయిలో ఎంతోమందిని కరాటేలో ఆణిముత్యాలుగా తీర్చి దిద్దిన ఘనత నాగేశ్వరావుకు దక్కుతుందని అభినందించారు. ఇంటర్నేషనల్ అథ్లెటిక్ క్రీడాకారుడు షేక్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో క్రీడలతో పాటు, విద్యారంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ ఫైట్ మాస్టర్ శ్రీవల్లి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగంలో అంకితభావం, కఠోర శ్రమ, క్రమశిక్షణతో ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవటం సులువుతుందన్నారు. అంతకుముందు కరాటే మాస్టర్ నాగేశ్వరరావు విద్యార్థులతో వివిధ విభాగాల్లో నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ లో ప్రతిభ చూపిన ఐదుగురికి బ్లాక్ బెల్ట్ లు, నలుగురికి బ్లూ , ఇద్దరికీ ఆరంజ్, పదిమందికి ఎల్లో బెల్టులు, సర్టిఫికెట్ల లను సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు లూథర్ మిల్టన్ శాస్త్రి తదితరులు ప్రధానం చేశారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కరాటే మాస్టర్ నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాగేశ్వరరావు అతిథులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, రోటరీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు అన్నదానం చేయటం అభినందనీయం

-వనమా నాగేశ్వరరావు జోన్ చైర్మన్






**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి**

సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం ద్వారా 140 మంది నిరుపేద ఓపి రోగులకు ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు మరియు నిరుపేదల రోగుల సహాయకులకు హైదరాబాద్ వాస్తవ్యులు దశిగ సాయి తేజ ధర్మపత్ని సాయి రిషిత పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా భోజనం పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వనమా నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణకు సహకారం అందించిన వారి అత్తమామలు దశిగ ప్రసాద్ మాధవి దంపతులకు మరియు డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్థంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నందుకు అప్పాపురపు నరేంద్రను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లంకొండ నరసింహారావు రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్, అప్పాపురపు నరేంద్ర, వాసవి క్లబ్ అధ్యక్షులు కొప్పురావూరి కాశీ వెంకట సుబ్బారావు (గోపాల ట్రెండ్స్), అప్పాపురపు సూర్యకుమారి, బెల్లంకొండ సాయి హర్షిత్, పాయసం మహేష్ బాబు, సాయి ప్రసేన, సాయి పౌష్య, సూరె రామ కోటేశ్వరరావు, పేరుపోగు తేజ్ కుమార్, చిలకా సురేంద్ర, రచ్చా సాంబశివరావు, నర్సింగ్ సూపర్నెంటు రాదా, డా.అనూష, నర్సు సునీత తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 09**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, శనివారం చీరాల వాడరేవు ఐటిసి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను, ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా, చీరాల ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై గవర్నర్, ఎమ్మెల్యేతో కొద్దిసేపు చర్చించారు.



# గృహప్రవేశాలు, వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల









**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 9**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శనివారం వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు. బోడపాడు గ్రామంలో బోరిగొర్ల వారి వివాహ వేడుక,మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన దేవి రెడ్డి వారి వివాహ మహోత్సవం లలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని కాలేజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన గమ్ ట్రీ రెస్టారెంట్ మరియు హోటల్ ను ప్రారంభించారు. పట్టణంలో వెంకచ్చమ్మ గుడి వద్ద జరిగిన కవలకుంట్ల వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. దేవాలయం బజార్లో మంచి కంటి వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భగత్ సింగ్ కాలనీ లో జక్కా వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేరుకే జిల్లా పరిపాలన కేంద్రం ఇక్కడ సదుపాయాలు నిల్




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

బాపట్ల జిల్లా గా అవతరించిన తర్వాత ఇక్కడ ప్రజా రవాణాకు అధిక ప్రాధాన్య ఏర్పడింది ఇక్కడ నుండి రోజు కొన్ని వందల మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తూ ఉంటారు బాపట్ల నడిబొడ్డులో ఉన్నటువంటి పాత బస్టాండ్ పూర్వం నుంచి ఇక్కడ కొనసాగుతూ ఉన్నది అయితే గత ప్రభుత్వంలో దీనిని ఆధునీకరణలో భాగంగా చిన్న బస్ షెల్టర్ గా తయారు చేశారు ఇక్కడ ఎండ కు వాన కు ప్రయాణికులు పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది ప్రయాణికులు చిన్న పిల్లల తో. వృద్ధులు తో. ఇక్కడ బస్సు కోసం వేచి ఉండే క్రమంలో ఇక్కడ వేచి ఉండి కూర్చోవడానికి సరిపడ సదుపాయాలు లేక అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నామని . బాపట్ల డిపోలో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని ఇతర డిపోల నుంచి వచ్చిన బస్సులే ఇక్కడ ప్రయాణికులు ఆధారమని ఆ బస్సులు వచ్చేవరకు ఈ ఎండలో ఎండుతూ .వానికి తడుస్తూ. అన్ని రకాలుగా ఇబ్బందులు గురవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు. ప్రయాణికులకు కావలసిన మొట్టమొదటి గా భయానకులు వేచి ఉండుటకు సరైన వసతి ఏర్పాటు చేసి అరకొరగా కాకుండా సరిపడా బస్సులు అన్ని ప్రాంతాలకు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## భర్త చేతిలో భార్య దారుణ హత్య



**పెన్ పవర్, ఆగస్టు 9, అద్దంకి**

ఆ కుటుంబంలో పది రోజుల క్రితమే వివాహ వేడుక జరిగి సంతోషంగా ఉన్న సమయంలో చెడు వ్యసనాలకు బానిసైన కుటుంబాన్ని పట్టించుకోకుండా వేరువేరుగా బ్రతుకుతున్నప్పటికీ ఆమెను కత్తితో కిరాతకంగా హత్య చేశాడు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన సల్లూరి సుబ్బమ్మ (35)ను భర్త మేరిబాబు కత్తితో తలపై కర్కశంగా నరికి హత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఘటన చోటుచేసుకుంది. సంతమాగులూరు సీఐ వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు ఎస్సీ కాలనీకి చెందిన సల్లూరి మేరి బాబు అదే కాలనీకి చెందిన సుబ్బమ్మతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పిల్లలతో అన్యోన్యంగా ఉంటున్న వీరి కాపురంలోకి మనస్పర్థలు తొంగిచూశాయి. చెడు వ్యసనాలకు బానిసైన మేరిబాబు భార్య సుబ్బమ్మ పట్ల తరచూ వేధింపులకు పాల్పడుతుండేవాడు. విసిగిపోయిన సుబ్బమ్మ తన ముగ్గురు పిల్లలతో అదే కాలనీలోని చర్చి బజార్ లో సొంతంగా ఇల్లు నిర్మించుకుని కొన్ని సంవత్సరాలనుండి భర్తకు దూరంగా ఉంటుంది. ఇటీవల పది రోజుల క్రితం పెద్ద కుమార్తెకు వివాహం జరిపించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 8న రాత్రి సమయం లో సుబ్బమ్మ ఇంటి ఆవరణలో నిద్రకు ఉపక్రమించింది. కుమారులు ఇంటి లోపల టీవీ చూస్తూ ఉన్నారు. ఇదే సమయంలో అర్ధరాత్రి వేళ నిందితుడు మేరిబాబు కత్తితో ఆమె వద్దకు చేరుకుని నిద్ర పోతున్న సుబ్బమ్మ ను లేపి వాగ్వివాదానికి దిగాడు. ఇరువురు మధ్య వివాదం ముదరడం తో సుబ్బమ్మ తలపైన వెంట తెచ్చుకున్న కత్తితో వేటు వేసి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సుబ్బమ్మను ఇరుగుపొరుగు వారు గుర్తించి108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. బంధువులు సాయంతో క్షతగాత్రురాలిని 108 వాహనంలో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు .విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహం వున్న వైద్యశాలకు వెళ్లి సుబ్బమ్మ మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి అన్న గారా అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు. కేసును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ ఘాతుకానికి పాల్పడిన మేరి బాబు పరారీ లో ఉన్నాడు. పరారీలో ఉన్న మేరిబాబు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ సంఘటనతో ఏల్చూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, తల్లిని కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తి జీకే నాయుడు....

### టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొండలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

బాపట్ల.....స్థిరత్వం లేని ఒక వ్యక్తి,ఏ క్షణం ఏ పార్టీలో ఉంటారు కూడా తెలియని వ్యక్తి జీకే నాయుడు, అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పై మాట్లాడే స్థాయి కాదు అని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలియదని గత కొన్ని సంవత్సరాల్లో ఎన్ని పార్టీలు మారారో బాపట్ల ప్రజానీకానికి తెలుసని, ఏ సందర్భంలో ఏ విషయం పైన అయిన గ్రామ సమస్యల పైన గాని,ఏనాడైనా ఈ సంవత్సర కాలంలో పార్టీ వాళ్లతో కానీ ప్రజలతో కానీ కలిసి వచ్చారా, ప్రజా సమస్యలపై ఏ టైం లో ఫోన్ చేసినా మాకు ఆన్సర్ చేసే వ్యక్తి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అని,బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్న మంచి మనిషి, సేవా తత్పరుడు నరేంద్ర వర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ మంచి మనిషి ఊరుకుంటాడేమో కానీ మేము మాత్రం ఊరుకోమని,ఇలాంటి అసత్య ఆరోపణలను ఖండిస్తామని, మీ సొంత అజెండాతో పార్టీ మారాలనుకుంటే మారవచ్చు కానీ, అసత్య ఆరోపణలు చేయడం మాత్రం సరైన పద్ధతి కాదు అని, వెళ్లిన వైసీపీ పార్టీలో ఎంతకాలం ఉంటారని గ్రామ ప్రజలే నవ్వుకుంటున్నారని, గతంలోని అదే వైసీపీ పార్టీని మాజీ ఎమ్మెల్యే రఘుపతిని విమర్శించి మరలా ఏ పార్టీలోకి మారకుండా స్థిరంగా ఉంటాడా, చేర్చుకున్న నాయకులక అయినానమ్మకం ఉందా అని, మాజీ ఎమ్మెల్యేని ఎమ్మెల్యేగా ప్రజలు అనుకుంటున్నారని మీరంటుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది జీకే అని, గత వైసిపి పాలన నచ్చకే ప్రజలు భారీ మెజారిటీతో ఓడించారని అది గ్రహించాలని, సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వమే మరలా తిరిగి వస్తుందని కొండుబొట్ల వారి పాలెం గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కొండలు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసు, వీరాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## చిలకలూరిపేట అక్కా చెల్లెమ్మతోటి రాఖీ పౌర్ణమి పండుగను నిర్వహించిన జనసైనికులు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 09:**

చిలకలూరిపేట : పట్టణంలోని 10,25,26,31,32 వ వార్డులో రాఖీ పౌర్ణమి పండుగను నిర్వహించిన జన సైనికులు,రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలతో , అన్న తమ్ముళ్ల తోటి కలసి రాఖి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట పార్టీ సమ సమన్వయ కర్త తోట రాజా రమేష్, యువ నాయకులు మండల లేని చరణ్ తేజ.ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పట్టణంలో అక్కా చెల్లెమ్మతోటి రాఖీ పండుగను నిర్వహించుకోవటం చాలా సంతోషమని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 1000 మంది భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలకు చీరలను కానుకగా ఇచ్చి రాఖీ పండుగను నిర్వహించి, వారి కష్ట సుఖాలలో తోడుగా ఉండే కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ చిలకలూరిపేట పట్టణంలో పలు వార్డులు వందమందికి పై అక్కా చెల్లెళ్లకు చీరలను కానుకగా ఇచ్చి వారితో కలిసి రాఖి పండుగ నిర్వహించుకున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మల దీవెనలతోటి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఆసరాగా దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారి చదువుకు 15000 చొప్పున తల్లుల ఎకౌంట్లోకి డబ్బులను జమ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15న ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం, నారా చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ ఆడబిడ్డలకు రక్షణగా ఉంటూ వారి బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హాసన్, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, కూరపాటి శివశంకర్, వెంకటస్వామి, జానీ పాషా, అచ్చు కోల వెంకటప్పయ్య, మండల లేని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రతి ఇంటి పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డిప్యూటీ సీఈఓ బాలమ్మ
- తంగేడుమల్లిలో రిక్షా తొక్కిన ఎంపీడీవో జ్యోతిర్మయి





**పెన్ పవర్, ఆగస్టు 9,సంతమాగులూరు**

ప్రతి ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ సీఈఓ బాలమ్మ అన్నారు. మండలంలో చెత్త సేకరణ పై మండలంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. మండలంలోని తంగేడు మల్లి, పాత మాగులూరు, గ్రామాలలో శనివారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి చెత్త సేకరణ పై ఎంపీడీవో జ్యోతిర్మయి సర్పంచ్లు రంగనాథ బాబు, విజయ్ బాబు ల తో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి కుటుంబంలో నీ పరిసరాలను అలాగే వీధులను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో చెత్తను సేకరించి రిక్షా తొక్కుతూ మైకు ద్వారా ప్రచారం చేసి పరిశుభ్రతపై దిశా, నిర్దేశం చేశారు. మండల అధికారి ఎంపీడీవో జ్యోతిర్మయి స్వయంగా రిక్షా తొక్కుతూ ప్రచారంలో పాల్గొనగా భారీ ఎత్తున గ్రామంలో ప్రజలు స్పందించి అధికారులతో పాటు ప్రజలు కూడా మమేకమై పరిశుభ్రత కార్యక్రమం వినూత్నంగా సాగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో పెమ్మసాని

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 09**

ఆదివాసీల అభివృద్ధిలో అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, వెన్నెలకంటి రాఘవయ్య వంటి మహాపురుషుల సేవలను గుర్తించాలి. నారా చంద్రబాబు నాయుడు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఆదివాసీలకు గుర్తింపు తెచ్చారు. అరకు కాఫీ బ్రాండ్ ద్వారా సాంస్కృతిక, ఆర్థిక ఐక్యతకు ప్రోత్సాహం. పవన్ కళ్యాణ్ రహదారుల నిర్మాణంలో సేవలు అందిస్తున్నారు. నారా లోకేష్ పాఠశాలల పునరుద్ధరణలో సహకరిస్తున్నారు. ప్రధాని మోదీ 'ఏకలవ్య స్కూల్స్' ద్వారా నక్సల్బాముల పిల్లలకు మంచి విద్య అందిస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి అన్ని ప్రభుత్వాలు కట్టుబడగా పనిచేస్తున్నాయి. అడవులను వ్యవసాయ భూమిగా మార్చడం, ఆన్‌లైన్ స్కూల్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్స్, ఆధార్ సమస్యలకు పరిష్కారాలు వస్తాయి. గుంటూరులో ట్రైబల్ ఆఫీసర్ నియామకం, గిరిజన భవన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయనున్నాం. జీఎంసి. పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ లైటింగ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు , గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి , కమిషనర్ , డిప్యూటీ మేయర్ సజల్ తదితరులు పాల్గొన్నారు.





# గృహప్రవేశాలు, వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల






**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 9**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శనివారం వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు. బోడపాడు గ్రామంలో బోరిగొర్ల వారి వివాహ వేడుక,మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన దేవి రెడ్డి వారి వివాహ మహోత్సవం లలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని కాలేజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన గమ్ ట్రీ రెస్టారెంట్ మరియు హోటల్ ను ప్రారంభించారు. పట్టణంలో వెంకచ్చమ్మ గుడి వద్ద జరిగిన కవలకుంట్ల వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. దేవాలయం బజార్లో మంచి కంటి వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భగత్ సింగ్ కాలనీ లో జక్కా వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భర్త చేతిలో భార్య దారుణ హత్య



**పెన్ పవర్, ఆగస్టు 9, అద్దంకి**

ఆ కుటుంబంలో పది రోజుల క్రితమే వివాహ వేడుక జరిగి సంతోషంగా ఉన్న సమయంలో చెడు వ్యసనాలకు బానిసైన కుటుంబాన్ని పట్టించుకోకుండా వేరువేరుగా బ్రతుకుతున్నప్పటికీ ఆమెను కత్తితో కిరాతకంగా హత్య చేశాడు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన సల్లూరి సుబ్బమ్మ (35)ను భర్త మేరిబాబు కత్తితో తలపై కర్కశంగా నరికి హత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఘటన చోటుచేసుకుంది. సంతమాగులూరు సీఐ వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు ఎస్సీ కాలనీకి చెందిన సల్లూరి మేరి బాబు అదే కాలనీకి చెందిన సుబ్బమ్మతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పిల్లలతో అన్యోన్యంగా ఉంటున్న వీరి కాపురంలోకి మనస్పర్థలు తొంగిచూశాయి. చెడు వ్యసనాలకు బానిసైన మేరిబాబు భార్య సుబ్బమ్మ పట్ల తరచూ వేధింపులకు పాల్పడుతుండేవాడు. విసిగిపోయిన సుబ్బమ్మ తన ముగ్గురు పిల్లలతో అదే కాలనీలోని చర్చి బజార్ లో సొంతంగా ఇల్లు నిర్మించుకుని కొన్ని సంవత్సరాలనుండి భర్తకు దూరంగా ఉంటుంది. ఇటీవల పది రోజుల క్రితం పెద్ద కుమార్తెకు వివాహం జరిపించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 8న రాత్రి సమయం లో సుబ్బమ్మ ఇంటి ఆవరణలో నిద్రకు ఉపక్రమించింది. కుమారులు ఇంటి లోపల టీవీ చూస్తూ ఉన్నారు. ఇదే సమయంలో అర్ధరాత్రి వేళ నిందితుడు మేరిబాబు కత్తితో ఆమె వద్దకు చేరుకుని నిద్ర పోతున్న సుబ్బమ్మ ను లేపి వాగ్వివాదానికి దిగాడు. ఇరువురు మధ్య వివాదం ముదరడం తో సుబ్బమ్మ తలపైన వెంట తెచ్చుకున్న కత్తితో వేటు వేసి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సుబ్బమ్మను ఇరుగుపొరుగు వారు గుర్తించి108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. బంధువులు సాయంతో క్షతగాత్రురాలిని 108 వాహనంలో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు .విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహం వున్న వైద్యశాలకు వెళ్లి సుబ్బమ్మ మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి అన్న గారా అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు. కేసును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ ఘాతుకానికి పాల్పడిన మేరి బాబు పరారీ లో ఉన్నాడు. పరారీలో ఉన్న మేరిబాబు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ వెంకట్రావు తెలిపారు.ఈ సంఘటనతో ఏల్చూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, తల్లిని కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తి జీకే నాయుడు....

## టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొండలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

బాపట్ల.....స్థిరత్వం లేని ఒక వ్యక్తి,ఏ క్షణం ఏ పార్టీలో ఉంటారు కూడా తెలియని వ్యక్తి జీకే నాయుడు, అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పై మాట్లాడే స్థాయి కాదు అని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలియదని గత కొన్ని సంవత్సరాల్లో ఎన్ని పార్టీలు మారారో బాపట్ల ప్రజానీకానికి తెలుసని, ఏ సందర్భంలో ఏ విషయం పైన అయిన గ్రామ సమస్యల పైన గాని,ఏనాడైనా ఈ సంవత్సర కాలంలో పార్టీ వాళ్లతో కానీ ప్రజలతో కానీ కలిసి వచ్చారా, ప్రజా సమస్యలపై ఏ టైం లో ఫోన్ చేసినా మాకు ఆన్సర్ చేసే వ్యక్తి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అని,బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్న మంచి మనిషి, సేవా తత్పరుడు నరేంద్ర వర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ మంచి మనిషి ఊరుకుంటాడేమో కానీ మేము మాత్రం ఊరుకోమని,ఇలాంటి అసత్య ఆరోపణలను ఖండిస్తామని, మీ సొంత అజెండాతో పార్టీ మారాలనుకుంటే మారవచ్చు కానీ, అసత్య ఆరోపణలు చేయడం మాత్రం సరైన పద్ధతి కాదు అని, వెళ్లిన వైసీపీ పార్టీలో ఎంతకాలం ఉంటారని గ్రామ ప్రజలే నవ్వుకుంటున్నారని, గతంలోని అదే వైసీపీ పార్టీని మాజీ ఎమ్మెల్యే రఘుపతిని విమర్శించి మరలా ఏ పార్టీలోకి మారకుండా స్థిరంగా ఉంటాడా, చేర్చుకున్న నాయకులక అయినానమ్మకం ఉందా అని, మాజీ



ఎమ్మెల్యేని ఎమ్మెల్యేగా ప్రజలు అనుకుంటున్నారని మీరంటుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది జీకే అని, గత వైసిపి పాలన నచ్చకే ప్రజలు భారీ మెజారిటీతో ఓడించారని అది గ్రహించాలని, సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వమే మరలా తిరిగి వస్తుందని కొండుబొట్ల వారి పాలెం గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కొండలు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసు, వీరాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిలకలూరిపేట అక్కా చెల్లెమ్మతోటి రాఖీ పౌర్ణమి పండుగను నిర్వహించిన జనసైనికులు

*రాఖి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట*

*పార్టీ సమన్వయ కర్త తోట రాజా రమేష్, యువ నాయకులు మండల లేని చరణ్ తేజ*

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 09:**

చిలకలూరిపేట : పట్టణంలోని 10,25,26,31,32 వ వార్డులో రాఖీ పౌర్ణమి పండుగను నిర్వహించిన జన సైనికులు,రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలతో , అన్న తమ్ముళ్ల తోటి కలసి రాఖి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట పార్టీ సమ సమన్వయ కర్త తోట రాజా రమేష్, యువ నాయకులు మండల లేని చరణ్ తేజ.ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పట్టణంలో అక్కా చెల్లెమ్మతోటి రాఖీ పండుగను నిర్వహించుకోవటం చాలా సంతోషమని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 1000 మంది భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలకు చీరలను కానుకగా ఇచ్చి రాఖీ పండుగను నిర్వహించి, వారి కష్ట సుఖాలలో తోడుగా ఉండే కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ చిలకలూరిపేట పట్టణంలో పలు వార్డులు వందమందికి పై అక్కా చెల్లెళ్లకు చీరలను కానుకగా ఇచ్చి వారితో కలిసి రాఖి పండుగ నిర్వహించుకున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మల దీవెనలతోటి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఆసరాగా దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారి చదువుకు 15000 చొప్పున తల్లుల ఎకౌంట్లోకి డబ్బులను జమ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15న ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం, నారా చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ ఆడబిడ్డలకు రక్షణగా ఉంటూ వారి బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హాసన్, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, కూరపాటి శివశంకర్, వెంకటస్వామి, జానీ పాషా, అచ్చు కోల వెంకటప్పయ్య, మండల లేని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాటి రత్నాలు పుస్తకం ఆవిష్కరణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 09**

ప్రముఖ సాహితీవేత్త యు వి రత్నం రచించిన పాటి రత్నాలు అనే కవితా సంకలనాన్ని మండలి బుద్ధ ప్రసాద్ శతజయంతి ఉత్సవాలు సభలో భాగంగా మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ కి మండలి వెంకట కృష్ణారావు అవార్డు అందించేందుకు జరుగుతున్న సభలో ఆ పుస్తకాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేతులమీదుగా ఆవిష్కరణ జరిగినది.ఈ సభలో ఈ పుస్తకం గురించి తేళ్ల అరుణ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ నెట్టెం రఘురామ ప్రసాద్, విల్సన్ ,గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ జి వి పూర్ణచంద్, డాక్టర్ నూనె అంకమ్మరావు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యు వి రత్నం ని పలువురు అభినందించారు.

# మాజీ మంత్రి మహీధర్ రెడ్డి కి రాఖీ కట్టిన ముస్లిం మహిళలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

కుల మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మహీధర్ రెడ్డి కార్యాలయంలో ముస్లిం పిల్లలు, మహిళలు మానుగుంట మహీధర్ రెడ్డి కి రాఖీ కట్టిన షేక్ జహీన్ ఆశీర్వాదాలు తీసుకున్నారు.రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క అక్క చెల్లెమ్మలకు.. ప్రతి ఒక్క పాపకు, ప్రతి ఒక్క మహిళకు మాజీ మంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధనం అన్నది ఆత్మీయతలు, అనురాగాల పండుగ అని.. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, రక్షణపరంగా.. మహిళలకు ఎప్పుడూ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలందరి దేవుడి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఎల్లకాలం లభించాలని కోరుకుంటూ కులమతాలకు అతీతంగా మహీధర్ రెడ్డి కార్యాలయంలో ముస్లిం పిల్లలు మహిళలు వచ్చి రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# పేదలకు ప్రజా సేవ చేసే నిజాంకి అభినందనలు

## కేంద్రమంత్రి,ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 9**

పేదలకు సాయం చేయాలి అని సదుద్దేశం తో మంచి సంకల్పం వారి అవసరార్థం ప్రజా సేవ చేయటం లో నిజామ్ ముందుండటం ఒక అభినందనీయం అన్నారు గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్.ఈ రోజు శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కార్యక్రమంలోఉదయం 9.30కి పొన్నూరు రోడ్‌లోని లాల్ జాన్ బాషా షాదీ ఖానా వద్ద, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను కేంద్ర మంత్రివర్యులు శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమలో యువ నాయకులు సయీద్ నిజాం పాల్గొన్నారు. అనంతరం నిజాం తమ అభిమాన నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్ ని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ని దుశ్శాలువా తో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ నిజాం పేద ప్రజలకు చేసిన సేవల గురించి పెమ్మసాని చంద్రశేఖర్ కు వివరించారు. నిజాం సేవలను పెమ్మసాని చంద్రశేఖర్ గారు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో యువకులకు ప్రధాన్యత ఉంటుంది అన్నారు . మీరు చేసే సేవలను పార్టీ గుర్తిస్తుంది అని దృఢ సంకల్పం తో అన్నారు.తెలుగుదిశం పార్టీ ప్రజా సేవకుల పార్టీ అని ప్రజలో తెలియచేయాలి అని కొన్ని సూచనలు చెప్పరు.